ChimataMusic.com
Patha Patala Parnasala

# ఏ తారలోను నీ తీరు లేదు

చిత్రం: దేవుడు చేసిన మనుషులు (1973)

పాడినవారు: బాలు

సంగీతం: రమేష్ నాయుడు

గీత రచయిత: దాశరధి

---

పల్లవి:

ఉ..ఊ..ఉఊ..ఉఊ.. ఊ.. హూ..ఉహూఉహూ..

లా..అహో.. ఆ

తొలిసారి నిన్ను చూసాను నేను

నీ ప్రేమ పాశం లాగింది నన్ను

ఏ తారలోను నీ తీరు లేదు

ఏ పువ్వులోను నీ నవ్వు లేదు.. లేదు.. లేదు

ChimataMusic.com
Patha Patala Parnasala

చరణం 1:

నీ బుగ్గ మీద మొగ్గ వేయు నిగ్గు చూసి..

తాజా గులాబి సిగ్గుతో తలవంచె చూడు

నీ బుగ్గ మీద మొగ్గ వేయు నిగ్గు చూసి..

తాజా గులాబి సిగ్గుతో తలవంచె చూడు

ఏ తారలోను నీ తీరు లేదు

ఏ పువ్వులోను నీ నవ్వు లేదు.. లేదు.. లేదు

చరణం 2:

నీ చక్కనైన మేనిలోని ఛాయ చూసి..

చిన్నారి కన్నె చేమంతి చిన్నబోయె నేడు

ఏ తార లోను నీ తీరు లేదు

ఏ పువ్వు లోను నీ నవ్వు లేదు.. లేదు.. లేదు

చరణం 3:

ఏ సుందరిలో కానరాని సోయగాలు

ఏ వయ్యారిలో లేని అందచందాలు

ఏ సుందరిలో కానరాని సోయగాలు

ఏ వయ్యారిలో లేని అందచందాలు

తనలోన కలిగి.. మనసార వలచే

చినదాని కోసం వెతికేను నేను.. నేను.. నేను

ChimataMusic.com

Patha Patala Parnasala